కలవళ్ళూములు

నల్లాని చక్కవర్తుల గోపాల్

గుంటూర్ స్టేషన్లో, హడావిడి పడుతూ, హుబ్లీ పాసింజర్ జనరల్ భోగీ ఎక్కేసాను. భోగీ ఇంచుమించుగా ఖాళీగానే ఉంది. సామాన్ల రేక్ మీదకు ఎక్కి, హాయిగా పడుకున్నాను. రైలు ఎప్పుడు కదిలిందో తెలియదుగానీ, నాకు మెలకువ వచ్చేసరికి తెల్లవారింది.

కంపార్ట్ మెంటు నిండా, కిటకిట లాడుతూ జనం ఒక్కరు కూర్చునే సీట్లో ఇద్దరు... ముగ్గురు కూర్చోవలసిన చోట ఆరుగురు.... సీటుకీ.... సీటుకీ మధ్య నున్న జాగాల్లో కూడా మనుషులు నిలబడ్డారు. రైలు పిడుగురాళ్ళ స్టేషన్లో ఆగింది. నేను జనపద్మవ్యూహాన్ని ఛేదించుకుని, ప్లాట్ ఫారం మీదకు అడుగుపెట్టాను. ముఖ ప్రక్షాళన గావించి, దొరికిన టిఫిన్ తిని. రెండు కప్పుల టీ త్రాగి, మళ్ళీ భోగీలోకి జొరపడ్డాను.

ప్రిపరేషన్ హాలీడేస్ రేపటితో ఆఖరు. నాలుగు రోజుల్లో ఫైనల్ సెమిస్టర్‌కి హాజరు కావాలి. ఈ రైలులో నా ప్రయాణం ద్రోణాచలం దాకా... ఆ తర్వాత బస్సులో అనంతపూర్ వెళ్ళాలి. ఇంజనీరింగ్ ఆఖరి పరీక్షలు రాయాలి.

అనంతపూర్లో నాలుగు సంవత్సరాల కాలం ఎంత హాయిగా గడిచిపోయింది? కాలేజీ జీవితాన్నీ, స్నేహితులనీ తలుచుకుని నిట్టూర్చాను.

క్రింద కూర్చోవటానికి నాకు జాగా లేదు.... సామానుల రాక్ మీదకు ఎక్కబోతూ ఉంటే, ఎవరో నన్ను పిలిచారు.

'బాబూ! తెల్లవార్లూ కూర్చుని, నడుం పీక్కు పోతోంది. కాస్సేపు నన్ను అక్కడ పడుకోనిస్తావా! నువ్వు నా జాగాలో కూర్చుందువుగాని' అన్నాడు ఒక పెద్దాయన.

రాత్రంతా నేను హాయిగా నిద్రపోయాను... ఇక నాకు నిద్ర రాదు... నేను సరేనన్నాను.... ఆయన చూపించిన జాగాలో కూర్చున్నాను. కిటికీ పక్కన పద్దెనిమిది ఏళ్ళు అమ్మాయి. నేను కూర్చున్నది ఆమె పక్కనే. పెద్దాయన క్షణం ఆలస్యం చేయకుండా, పైకి ఎక్కి పడుకున్నాడు.

'మీ డాడీనా?' అన్నాను పెద్దాయన్ను చూపించి.

'అవును' అంది ఆ అమ్మాయి.

'మీ మమ్మీనా?' అన్నాను ఎదురుగా కూర్చున్న పండు ముసలామెను చూపించి.... నా కొంటెతనాన్ని ఆమె పసి కట్టేసింది.

ఆ అమ్మాయి వస్తున్న నవ్వుని బిగబట్టింది. సాధ్యం కాలేదు. చేతిని నోటికి అడ్డు పెట్టుకుని, కిసుక్కున నవ్వింది.

'ఆయన మీ తాతగారా!' అన్నాను. దూరంగా నిలబడి. చుట్ట కాలుస్తున్న రైతుని చూపించి.

ఆమె నవ్వుని దాచుకునేందుకు ప్రయత్నం చేయలేదు. కిటికిలో ముఖం పెట్టుకుని, తెరలు తెరలుగా నవ్వింది.

చామన ఛాయ... నుదుటి మీద కనపడీకనపడకుండా, చిన్న బొట్టు. పరికిణీ వేసుకుంది. పొడుగాటి చేతులున్న జాకెట్టు. మెడలో లాకెట్టు, మన ప్రాంతం మనిషిలానే ఉంది. ఓణీ వేసుకోలేదు ఎందుచేతనో.

'ఎక్కడిదాకా?' అన్నాను కాస్సేపాగి.

'హుబ్లీ' అంది వినిపించి వినిపించకుండా...

'కాలేజీలో చదువుతున్నావా?' అన్నాను.

ఆమె సమాధానం వినిపించలేదు. కిటికీ నుండి, వెనక్కి పరిగెడుతున్న చెట్లనీ, పుట్టలనీ, తదేకంగా చూస్తూ కూర్చుంది. ఏదో స్టేషన్లో రైలు ఆగింది. పది మంది దిగారు. వందమంది ఎక్కారు. జనభారాన్నీ మ్రోయలేక మోస్తూ రైలు బరువుగా బయలుదేరింది.

ఎంత ఒదిగి కూర్చున్నా, ఆమెను తాకకుండా, కూర్చోవటానికి, నాకు సాధ్యపడలేదు. మొదట్లో నా శరీరం, ఆమెను తాకినప్పుడు ఆమె తృళ్ళిపడింది. నా అవస్థను ఆమె గమనించింది. 'ఫరవాలేదు... ఫ్రీగా కూర్చోండి...'అంది. నా ఎడమ భుజం. ఆమె కుడి భుజాన్ని తాకింది. నా ఎడమ కాలు, ఆమె కుడి కాలునీ, అలాగే....

ఆమె జింక కళ్ళతో చుట్టు ప్రక్కల ఉన్నవారిని చూసింది. అందరూ ఎవరి ఆలోచనల్లో వారు ఉన్నారు. తల ఎత్తి పైకి పడుకున్న తండ్రివైపు చూసింది. ఆయన సుఖ నిద్రలో ఉన్నాడు.

ఆమె కళ్ళు నిద్రలేమి వల్లనో, మరెందు వలనో ఎర్రగా ఉన్నాయి. అటూ ఇటూ సందేహంగా చూసి, నా భుజం మీద తలవాల్చింది. ఆమె కనులు మూత పడ్డాయి.

ఆమె స్పర్శ నన్ను కాల్చి వేస్తున్నది. నాలో ఎక్కడో, ఎక్కడో ఉన్న నాడులు దడదడ కొట్టుకుంటున్నాయి. నా శరీరంలో ఇన్ని నాడులు ఉన్న సంగతి అప్పటిదాకా నాకు తెలియదు. నేను ఆశ్చర్యపోతూ, ఆ నాడుల శబ్దాలను వింటున్నాను. నా హృదయం ఏదో పరవశానికి, భ్రాంతికీ లోనయింది. నా కళ్ళని మోహపు పొరలు క్రమ్మేశాయి... ఏదో కోరికతో నా కనులు మూతలు పడుతున్నాయి.

బలవంతంగా కనులు తెరిచి, చుట్టు ప్రక్కల వారిని గమనించాను... అందరూ మావైపే చూస్తున్నారని. నాకు అనిపించింది - వాళ్ళ కళ్ళల్లో కుతూహలం, వెక్కిరింత, విస్మయం, వేదాంతం, ఈ సృష్టి రహస్యం వారికి తెలుసు. ఈ జీవన హేల వారికి తెలుసు. దీని ప్రారంభం, ముగింపు వారికి తెలుసు. ఏదీ తెలియనిది నాకే. నా ప్రక్కన కూర్చున్న ఆమెకు కూడా తెలియదు. ఆమె నిద్ర నటిస్తున్నదని నాకు తెలుసు. ఆమె కనులు తెరిస్తే రసాభాస జరుగుతుంది. నేను కనులు మూస్తే కూడా అంతే.

ఇద్దరం అంతు తెలియని. ఈ అయస్కాంత క్షేత్రంలో, దిక్కు తోచక ఈదులాడుతున్నాం. మోహప్రవాహంలో కొట్టుకుపోతున్నాం.

ఆమె భుజం మీద చేయి వేయాలనీ, ఆమె కురులను తాకాలనీ, కోరిక నాలో అణువులా అంకురించి, విత్తనంలా మొలకెత్తి, క్షణకాలంలో మహా వృక్షమైపోయి, నన్ను నిలువెల్లా ఊపేసింది.

చదువుకుంటున్న వాడిని, మంచి కుటుంబంలో పుట్టి పెరిగినవాడిని. తల్లి, చెల్లి ఉన్నవాడిని. అన్నింటిని మించి స్త్రీల పట్ల గౌరవం. ఆరాధన ఉన్న వాడిని నా మనస్సు ఈవాళ ఎందుకు కంట్రోల్ తప్పుతున్నది? ఈ ఆకర్షణ అర్థమేమిటి? లాజికల్‌గా ఆలోచించటానికి ఎంత ప్రయత్నం చేసినా, మనసు నా మాట వినటం లేదు. 'ఆమె భుజం మీద చేయి వేయి' అని శాసిస్తున్నది. 'పల్చగా, మృదువుగా ఉన్న ఆమె చెంపలను, వ్రేళ్ళతో తాకమని,' ఆజ్ఞాపిస్తున్నది.

నా బుద్ధి వశం తప్పింది. నాలో నిద్ర పోతున్న

రాక్షసుడికి మెలుకువ వచ్చింది. కోరిక తీర్చుకోవటానికి మనస్సు మార్గాలు అన్వేషించ సాగింది.

రైలు పరుగెడుతూ ఉంది. ఆకాశంలో మేఘాలు. మరి కొద్ది సేపట్లో వర్షించేలా ఉన్నాయి. వాతావరణం చల్లగా మారింది. మేము నల్లమల అడవుల గుండా ప్రయాణం చేస్తున్నాం, కొండలూ, లోయలూ, పచ్చటి చెట్లూ ఏవీ నా మనసుకి ఆనందం, ఉల్లాసం ఇవ్వలేదు.

ఈ అడవుల్లో ప్రయాణం చేస్తూ దేవులపల్లి కృష్ణ శాస్త్రి 'ఆకులో ఆకునై, పూవులో పూవునై ఈ అడవి దాగి పోనా" అన్న గీతాన్ని రాశాడు. ఆ పాటలో అంతర్లీనంగా దాగి ఉన్న భావం నాకు అర్థమయింది. నా గుండె మళ్ళీ మళ్ళీ తృళ్ళిపడింది. నా మెదడులో ఏవేవో మెరుపులు... నా తెలివి తేటలు పనిచేశాయి.

. కొద్ది సేపట్లో నల్లమల కొండ గుహలలో ఈ రైలు ప్రయాణం చేస్తుంది. మొత్తం మూడు గుహలు. ఒకటి చాలా చిన్నగుహ. రెండవది చాలా పెద్దది. సుమారు నాలుగు నిముషాల ప్రయాణం. మామూలుగా ఆటైంలో రైల్లో లైట్లు వెలుగుతాయి. ఈ భోగీలో లైట్లు వెలగటం లేదన్న సంగతి నిన్న రాత్రి గమనించాను. నా కోరిక తీర్చు కోవటానికి అనువ యిన సమయం అదే! నా ఊహ కరెక్టు అయితే. ఆమె కూడా అభ్యంతరం పెట్టదు. ఆమెకూడా ఏదో ఉత్సకతకు లోనయిన సంగతి తెలుస్తూనే ఉంది.

నేను ఇంకా దగ్గరగా జరిగాను. ఆమె కొంత అసహనానికి లోనయింది కానీ అభ్యంతరం పెట్ట లేదు. నేను ఇంకా దగ్గరగా నా బలమంతా ఉపయోగించి జరిగాను. 'చెయ్యి నెప్పి పెడుతోంది' అంది కలవరిస్తున్నట్లుగా, కనులు తెరవలేదు. నా భుజంపై నుండి తలను తీయలేదు. నా చేతి వేళ్ళు కొరకంచుల్లాగా కాలుతున్నాయి. నా పెదిమలు నిప్పు కణికల్లాగ మండుతున్నాయి.

రైలు చిన్న గుహలో నుండి ప్రయాణం సాగించింది. రానున్నది పెద్ద గుహ. నాలుగు నిముషాల ప్రయాణం. నేను పరిసరాలను మర్చిపో యాను. నాలుగు రోజుల్లో ప్రారంభమయ్యే పరీక్షల సంగతి మర్చిపోయాను. సభ్యత సంస్కారం. ఏవీ గుర్తు లేవు. నా శరీరమూ, మనసూ, మయకమై రానున్న నాలుగు నిముషాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి... జ్ఞానం, బుద్ధీ,

కూడా ఏదో భ్రాంతికి లోనయి, విస్సహాయిగా చోద్యం చూస్తున్నాయి.

రైలు గుహలో ప్రవేశించింది. చిమ్మ చీకటి, ఎవరో చిన్న పిల్ల కెవ్వున అరిచింది. మరెవరో గట్టిగా దగ్గారు. నాలో రాక్షసుడికి ఇవేమీ పట్టలేదు.

నేను క్షణం వృధా చేయకుండా, కంపిస్తున్న నా చేతి వ్రేళ్ళతో ఆమె బుగ్గలను తడిమాను. నాకు వెయ్యి వోల్టుల షాకు తగిలింది.

ఆమె బుగ్గలపై జారిన కన్నీరు నా వేళ్ళకు వెచ్చగా తగిలింది. కొంత కన్నీరు నా భుజంపై పడి, నా చొక్కా తడిసింది. నేను నిర్ఘాంతపోయి, 'ఎందుకు? ఏమయింది?' అన్నాను.

ఆమె బదులు చెప్పలేదు. రైలు గుహను దాటి పరిగెత్తింది. సడెన్‌గా నాకళ్ళకు తాకిన సూర్యకాంతికి. నా కళ్ళు భైర్లు కమ్మాయి. నా శరీరం

చల్లబడింది.

ఆమె రుమాలుతో ముఖం తుడుచుకుం ది. 'కొంచెం జరగండి' అంది దిగులుగా, నా మనస్సు ఎందుకనో కరిగి నీరయింది. ఆమె కన్నీటికి కారణం తెలుసుకోవాలనీ, ఆమె బాధలను పంచుకోవాలనీ అనిపించింది. నేను సాధ్యమయినంత మేరకు ఇవతలకు జరిగాను. అయినా నా శరీరంలో విద్యుల్లతల ప్రకంపనాలు తగ్గలేదు.

నంద్యాల స్టేషనులో రైలు ఆగింది. నేను అరటి పళ్ళు కొని, ఆమెకు రెండు ఇచ్చాను. 'వద్దు' అంది. ఆమె కన్నుల తడి ఇంకా, ఆరలేదు. నేను ఆందోళనగా ఆమె వైపు చూశాను. ఆమె చూపులని మరల్చుకుంది.

ఆమె తండ్రి క్రిందకు దిగి వచ్చాడు. 'చాలా థాంక్సు బాబూ! నువ్వు వెళ్ళి పడుకో నేను ఇక్కడ కూర్చుంటాను' అన్నాడు.

నేను లేచి నిలబడ్డాను. నా దేహంలో ఒక భాగం నా నుండి వేరైన భావన కలిగింది. నిరుత్సాహంగా సామానుల రాక్ ఎక్కి కూర్చున్నాను. ఇక్కడి నుంచి చూస్తే, ఆమె తల మాత్రం కన్పిస్తున్నది. నా కళ్ళు నా మాట వినవు. ఆమె వైపే చూస్తున్నాయి. నా ఎదురుగా సామాన్ల రాక్ మీద కూర్చున్నతను కన్నుకొట్టి నవ్వాడు... నేను ఏదో అభద్రతా భావానికి గురి అయ్యాను. వాడిని లెంపకాయ కొట్టాలన్న ఆవేశపు టాలోచనని నిగ్రహించుకున్నాను.

మరో గంటలో ద్రోణాచలం వస్తుంది. మళ్ళీ నా మనస్సు, ఆ స్పర్సకోసం తహతహలాడు





గట్స్ ఉన్న డైరెక్టర్

ఏ నుమంతుడు ముందు కుప్పిగంతులా? అన్నట్లు ఇ.వి.వి. ముందు ఎవరయినా నటుడు ఫోజు పెడితే ఇక మూడిందన్నమాటే.

హీరో అయితే హీరో స్థానంలో మరో హీరో, కామేడియన్ అయితే ఆ కమేడియన్ స్థానంలో మరో కామేడియన్ పుట్టుకొస్తారు. రాయిని రత్నం చేసి రాణించేలా... సాన పట్టగల చతురత, గుండె ధైర్యం ఇ.వి.వి.లో ఉంది. అందుకే ఇ.వి.వి. దగ్గర నటించడానికి నటీ నటులు ఎంత హాపీగా ఫీలవుతారో అంత భయపడతారు కూడా.

తున్నది. నేను సిగెరెట్టు ప్యాకెట్టు ఖాళీ చేసి, నా పేరు, అడ్రస్ రాశాను. 'అనంతపూర్‌లో ఈనెలాఖరు దాకా ఉంటాను' అని మాత్రం రాశాను. పదిలంగా దాన్ని నా చేతితో పట్టుకున్నాను.

ఎవ్వరూ చూడకుండా, ఆ కాయితాన్ని ఆమెకు ఇవ్వాలి. ఎలా? ఆమె తండ్రి పక్కనే కూర్చున్నాడు. కంపార్టుమెంటు నిండి నేల ఈనినట్లు జనం. కొంతమంది నావైపు ఆసక్తిగా చూస్తున్నారు. ఒకళ్ళిద్దరు సీటు కోసం బేరం చేసుకున్నారు. నేను 'ద్రోణ్'లో దిగుతానని తెలిసి.

ఎంత ఆలోచించినా, నాకు దారి తెలియలేదు. ఆ అమ్మాయి తల ఎత్తి నా వైపు చూడలేదు. కానీ ఆమె ఆలోచనలు నాచుట్టూ భ్రమిస్తున్నాయని నాకు అర్థమయింది. నేను ఆమెను తధేకంగా గమనిస్తున్న విషయం ఆమెకు తెలుసునని, నాకు తెలుసు. ఆమె ఆలోచనలు చదువగలిగే శక్తిని దేముడు ఈ క్షణంలో నాకు ప్రసాదించాడు.

అడ్రస్ పేపరు ఇచ్చే మార్గం కనపడలేదు. నాకు ఏదో నిరాశ క్రమ్ముకుంది. 'బనాకీ క్యోం బిగాడారే, బిగాడాయే నషీబా' అని పాత హిందీ సినిమా పాట కావాలని గట్టిగా పాడాను. నలుగురైదుగురు నావైపు చూశారు. ఆమె చూడలేదు.

రైలు ద్రోణాచలంలో ఆగింది. నేను నా సూటు కేసు పట్టుకుని, జన సముద్రాన్ని ఛేధించుకుని, క్రిందకు దిగాను. ఆమె కూర్చున్న కిటికీ వద్దకు నడిచాను.

నా అదృష్టం పండింది. ఆమె కిటికీ నుండి చేయి బయటకు పెట్టి, పుస్తకాల బండీని పిలుస్తున్నది. బండి చాలా దూరంగా ఉంది. అయినా ఆమె చేతిని ఊపుతూ, పిలుస్తూనే ఉంది. నేను ఆమె చేతిని పట్టుకున్నాను. తెరచి ఉన్న ఆమె అరచేతిలో అడ్రస్ కాయితం పెట్టాను. ఆమె క్షణం వృధా చేయకుండా పిడికిలిని గట్టిగా బిగించింది. చేతిని లోపలికి తీసుకుని వడిలో దాచుకుంది. విజయ గర్వంతో నా మనస్సు ఉరకలు వేసింది.

రైలు బయలుదేరేదాకా, నేను ఆ కంపార్టు మెంటు ఎదురుగా ఉన్న సిమెంటు బెంచీపై కూర్చున్నాను. రైలు కదిలాకా, భారంగా అడుగులు వేసుకుంటూ స్టేషన్ బయటకు నడిచాను. అనంతపూర్ వెళ్ళే బస్ రడీగా ఉంది. నేను బస్సు ఎక్కేశాను. నా మనసు, శరీరం మళ్ళీ మామూలుగా అయిపోయి, నా స్వాధీనం లోకి వచ్చాయి.

రొమేన్స్

అమీషాపాటిల్ ఈమధ్య ఓ పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ 'రొమేన్స్' అంటే.... సెమీన్యూడ్... ఫుల్ న్యూడ్‌గా బీచ్‌లో పరిగెత్తడం; పక్కలమీద దొర్లడమూ కాదు. ముందు నన్ను అర్థం చేసుకోవాలి. నన్నర్థం చేసుకోవాలంటే నా వ్యక్తిగతమైన అభిప్రాయాలకు గౌరవం ఇవ్వాలి. అతని మాటలతో నన్నెప్పుడూ ఆనందపరిచేవిధంగా ఉండాలి. ఏ విషయంలోనూ మనస్సును గాయపరచకూడదు. నాకు మానసిక ప్రశాంతతని కలిగించేవిధంగా ఉండాలి.. అదే నిజమయిన రొమేన్స్. అతగాడే నిజమైన ప్రియుడు.

అదంతే!

'షకీలా' సముద్రంలో దొంగకెరటంలా ఉవ్వెత్తున ఎగసిపడింది. ఏ మార్నింగ్‌షో చూసినా షకీలా గుడ్డలిప్పి మరీ నగ్నంగా అర్ధనగ్నంగా దర్శనమిస్తుంది. 'శివ జన్మభూమి'లో శివుడులంతా దారి పొడుగునా దర్శనమిస్తున్న షకీలా వాల్‌పోస్టర్స్‌నే చూసి తరిస్తున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ మాట అటుంచండి. ఇలాంటి సినిమాలు విశృంఖలంగా రాజ్యమేలితే... యువత భవిష్యత్తు.... పిల్లల భవిష్యత్తు ఇంతే సంగతులు.

కానీ ఆ మధుర స్మృతులు నన్ను వెన్నాడుతూనే ఉన్నాయి. ఆమె మా క్లాసుమేటుకన్నా అందగత్తె కాదు. మా ఊర్లో పక్కింటి అమ్మాయి కన్నా స్టైలిష్‌గా లేదు. ఆమె వేసుకున్న బట్టలు ముతకగా ఉన్నా పరిశుభ్రంగా ఉన్నాయి. ఎటు చూసినా ఆమె కన్నుల్లో మెరుపులు కనిపిస్తున్నాయి. ఆమెలో అంత ఆకర్షణ ఎక్కడ నుండి వచ్చింది? నాకు ఏదీ అర్థం కాలేదు.

హాస్టల్‌కి వెళ్ళాకా, మారూంమేటుకి సరదాగా ఆ అమ్మాయి గురించి చెప్పాను. మా కాలేజీ భాషలో 'ఈవాళ రైల్లో మంచి కలర్ కనిపించింది. ఇంగ్లీషు అద్భుతంగా మాట్లాడింది. ఆమె వేసుకున్న డ్రస్ అదిరిపోయింది' అలా సాగింది.

తర్వాత ఎందుకనో సిగ్గుపడ్డాను. మనసులో పదిలంగా దాచుకోవలసిన అనుభూతిని, వృధా కాలక్షేపం కోసం చెప్పి, నేను ఆ అమ్మాయిని కించ పరిచాను. నన్ను నేను కించపరచుకున్నాను. ఆ రాత్రి నాకు ఎందుకనో దుఃఖం కలిగింది. దేముడు ఇలాంటి నిష్ప్రయోజనకరమైన కలయికలను ఎందుకు కల్పిస్తాడు? నాకు ఆమె కార్చిన కన్నీటికి అర్థం తెలిసింది. ఆమెపై ఎంతో ప్రేమా, అభిమానం కలిగాయి.

తర్వాత పది రోజులూ పరీక్షల హడావిడిలో పడి, ఆమె గురించి మర్చిపోయాను. ఆఖరి పరీక్ష కూడా అయిపోయింది. స్నేహితులు అందరమూ ఫేర్‌వెల్ పార్టీ చేసుకున్నాం. 'ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూహములు?' అని నా స్నేహితుడు పాడుతూ ఉంటే నాకంట నీరు తిరిగింది. ఆ రాత్రి రోడ్ల మీద పాటలు పాడుకుంటూ పిచ్చిగా తిరిగాము.

నేనూ, ఒక ఫ్రెండ్ ఘర్షణపడి కొట్టుకున్న జాగా వచ్చింది. అతను నా భుజం పై తల ఆర్చి వెక్కి వెక్కి ఏడ్చాడు. క్షమించమని పదేపదే ప్రాధేయ పడ్డాడు.

'నా ప్రేయసి తల నుండి జారి పడ్డ గులాబీని నేను ఇక్కడే ఏరుకున్నాను' అన్నాడు మరో స్నేహితుడు. అతని కంఠం జీరబోయింది. అందరమూ ఓదార్చాము.

హాస్టల్లో ఆఖరి రోజు - నేను సామానులు, పుస్తకాలు సర్దుకున్నాను. ఎడతెరిపి లేకుండా, అందరూ వచ్చి పలకరించిపోతున్నారు. అడ్రస్‌లతో నా డైరీ నిండిపోయింది. 'మీకు ఉత్తరం వచ్చింది' అన్నాడు పోస్ట్‌మేన్. నేను ఆసక్తిగా అందుకున్నాను. నా అడ్రస్ కరెక్టుగానే ఉంది. ఫ్రం అడ్రస్ లేదు. నేను కవరు తెరిచి చదివాను. పరిచయం లేని దస్తూరి.

ప్రియమైన మీకు,

నేను ఎవరో మీకు ఈపాటికి తెలిసే ఉంటుంది. మిమ్మలని పేరుతో సంబోధించే సాహసం చేయలేకపోతున్నాను. ఆ రోజు మీరు రైలు దిగి వెళ్ళిపోయిన తర్వాత, నేను ఎంతో ఏడ్చాను. మన ఇద్దరి మధ్యా ఉన్నది అనురాగం కాదు. స్నేహం కాదు. ఏజన్మలోనో ఉన్న పాశం ఆ క్షణంలో మన ఇద్దరి మనసులనీ ఏకం చేసింది. నన్ను ఆ జన్మాంతర బంధం వివశురాలిని చేసింది.

నా గురించి మీరు తప్పుగా అంచనా వేసి ఉంటారా! నా సన్నిహిత్యాన్ని అపార్థం చేసుకుంటారా! ఎందుకనో మీ సంస్కారంపై నాకు సందేహం కలగటం లేదు. నా సంస్కారాన్ని మీరూ శంకించరని భావిస్తాను.

జీవితం రైలు ప్రయాణం వంటిది. రైలులో నుండి చూస్తూ ఉంటే, ఎన్నో చెట్లు, చెరువులూ కనిపిస్తాయి. అవి వేగంగా మనలని దాటి వెళిపోతూ ఉంటాయి. చెరువులో పూసే కలువపూల అందం మనలని భ్రాంతికి గురి చేస్తుంది. మన మనసులని పరవశులని చేస్తుంది. అంత మాత్రాన ఎవ్వరైనా, రైలు ఆపి, చెరువులో దిగి, కలువ పూవులు కోసుకుంటారా? తమ అమూల్యమైన కాలాన్ని వృధా చేసుకుంటారా? అర్థం చేసుకుంటారని భావిస్తాను. అందుకనే నా అడ్రస్, పేరు, మీకు ఇవ్వటం లేదు. సహృదయంతో మన్నించండి.

ఇట్లు

మీ కలువభామ.



మారను గాక మారను

హాలీవుడ్ రాంబోగా పేరు సంపాదించిన 'స్టాలిన్' అమ్మాయిల ప్రేమని గురించి మాట్లాడుతూ... నేను ప్రేమకి దూరంగా ఉంటాను. అసలు ప్రేమంటే ఏమిటో నాకు తెలీదు. జీవితంలో 'ప్రేమ' అవసరమన్న విషయం కూడా తెలీదు. నాకు తెలిసిందల్లా మంచి బాడీబిల్డర్‌గా దేశ విదేశాల్లో మంచి పేరు తెచ్చుకోవడమే! అందుకోసమే సినిమాలక్కూడా దూరంగా ఉంటున్నాను.

నాకు తగ్గ పాత్రలు వస్తే నటిస్తానుగాని... పాత్రల కోసం నేను మారను గాక మారను అంటాడు జూనియర్ రాంబో.